Rights without duties make anarchy
Duties without rights make slavery
- Francis Bacon

April 2016 ఏప్రిల్ 2016

విజిలెంట్

A Monthly Journal of SBISUHC

Eternal Vigilance is the price of liberty - Jawaharlal Nehru

యూనియన్ సభ్యుల స్వప్నం - హైదరాబాదులో అతిథి గృహం "తారక్ భవన్" ప్రారంభం

మన యూనియన్ సభ్యుల అవసరార్థం సర్కిల్‌లోని అన్ని ముఖ్య పట్టణాలలో మన అతిథిగృహాలు ఉండాలనే మన ప్రియతమనేత కీ.శే. కామ్రేడ్ వై. తారక్‌నాథ్ గారి ఆశయానికి అనుగుణంగా మొదట షిర్డీలో "శ్రీ సాయి తారక్ భవన్"తో యూనియన్ సారథ్యంలో మొదలైన

అతిథి గృహాల నిర్మాణం ఆ తరువాత తిరుపతిలో "శ్రీ బాలాజీ తారక్ భవన్", విశాఖపట్నంలో "విశాఖ తారక్ భవన్", విజయవాడలో "విజయ తారక్ భవన్" మరియు ఇప్పుడు హైదరాబాదులో "తారక్‌భవన్"ల నిర్మాణం మరియు వాటి ప్రారంభం కా॥ ఎమ్.వి. మురళి నేతృత్వంలో నిరాటంకంగా కొనసాగింది.

"తారక్ భవన్" హైదరాబాదులో కాచిగూడ రైల్వేస్టేషన్‌కు సమీపంలోని బర్కత్‌పురాలో నిర్మించడం జరిగింది. ఇతర ప్రదేశాలలో నిర్మించిన అతిథి గృహాలకు ధీటుగా హైదరాబాదులోని తారక్‌భవన్ ఉండాలనే ఆకాంక్ష ఫలితంగా ఈ అతిథి గృహము సర్వాంగ సుందరంగా రూపుదిద్దుకుంది.

20 ఫిబ్రవరి, 2016న హైదరాబాదు అతిథి భవన గృహప్రవేశ కార్యక్రమం ముందుగా నిర్ణయించిన మేరకు సరిగ్గా రా॥ గం.9.05ని.లకు

సముహూర్తంలో సాంప్రదాయబద్ధంగా సకల లాంఛనాలతో జరిగింది. మన యూనియన్ ప్రెసిడెంట్ కా॥ ఎమ్.వి. మురళి, ప్రధాన కార్యదర్శి కా॥ వి.వి.ఎస్.ఆర్. శర్మ మరియు ఇతర సెంట్రల్ కమిటీ మెంబర్లు, వర్కింగ్ కమిటీ మెంబర్లు, హైదరాబాదు క్రెడిట్ సొసైటీ అధ్యక్షులు కా॥ బి.ప్రకాష్ మరియు వారి కుటుంబ సభ్యులు ఈ గృహ ప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్నారు.

తదుపరి 22 మార్చి, 2016న ఈ అతిథి గృహ ప్రారంభోత్సవం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మన ఫెడరేషన్ అధ్యక్షులు కా॥ సంజీవ్ కుమార్ బండ్లీష్ విచ్చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అతిథి గృహాల ఏర్పాటులో దేశంలోని బ్యాంక్ యూనియన్‌లకు మన హైదరాబాదు సర్కిల్ యూనియన్ ఆదర్శంగా నిలుస్తుందని, ఇన్ని ప్రదేశాలలో యూనియన్ సభ్యుల అవసరార్థం అతిథి గృహాలను నిర్మించడంలో కా॥ ఎమ్.వి. మురళి కనబరచిన శ్రద్ధ, కృషి ఎంతో అభినందనీయమని కొనియాడారు. అనంతరం కా॥ ఎమ్.వి. మురళి మరియు కా॥ వి.వి.ఎస్.ఆర్. శర్మ ఆధ్వర్యంలో ఆహుతులైన నాయకుల చేతుల మీదుగా అతిథి గృహ ప్రారంభోత్సవం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆఫీసర్స్ అసోసియేషన్ అధ్యక్షులు కా॥ బి. సుక్కయ్య, మన యూనియన్ సెంట్రల్ కమిటీ సభ్యులు, వర్కింగ్ కమిటీ సభ్యులు, హైదరాబాదు ప్రాంత లోకల్ సెక్రటరీలు మరియు సభ్యులు పాల్గొన్నారు.

ఆదర్శ కార్మికనేత కా॥ తారక్‌నాథ్ గారి స్మృతిచిహ్నంగా నిర్మితమైన ఈ భవన ఆవిష్కరణ కార్యక్రమంలో ఆ మహానేత కుటుంబ సభ్యులు పాల్గొనడంతో పరిపూర్ణత ఏర్పడింది.

మన బ్యాంక్ ఉద్యోగులు మరియు కుటుంబ సభ్యుల సౌకర్యార్థం 4 అంతస్థులలో 19 విశాలమైన గదులు, డైనింగ్ హాల్, క్యాంటీన్ సదుపాయాలతో మన యూనియన్ మరియు హైదరాబాదు క్రెడిట్ సొసైటీల సంయుక్త యాజమాన్య ప్రాతిపదికన ఈ అతిథి గృహం నిర్మిణం జరిగింది.

అతిథి గృహానికి రూపకల్పన చేయడం మొదలుకొని వినియోగ దారులకు సౌకర్యవంతమైన సదుపాయాలను సమకూర్చడం వరకు అన్ని దశల్లో ప్రత్యేక శ్రద్ధ కనపరచిన మన యూనియన్ అధ్యక్షులు కా॥ ఎమ్.వి. మురళి, భవన నిర్మాణంలో తమ సహకారాన్ని, సేవలను అందించిన జనరల్ ట్రెజరర్ కా॥ టి. సుబ్బారావు, ఉపాధ్యక్షులు కా॥ కె.ఎస్. రవీంద్రనాథ్‌లకు హృదయ పూర్వక కృతజ్ఞతలు, అభినందనలు తెలియచేశారు.

ఈ అతిథి గృహాన్ని అతిత్వరలో సభ్యుల వినియోగార్థం అందుబాటులోకి తేవడానికి ఏర్పాట్లు జరుగుతున్నాయి. నమూనా దరఖాస్తు ఫారం, రూమ్ ట్యారిఫ్, ఇతర నియమ నిబంధనలు త్వరలో సభ్యులందరికీ తెలియచేయడం జరుగుతుంది.

విశాఖపట్నం, కడపలో కా॥ యం.వి.మురళిగారికి ఘన సత్కారం

అరవై వసంతాలు పూర్తిచేసుకొని ఏప్రిల్ 30, 2016న పదవీ విరమణ చేయబోతున్న తరుణంలో అఖిల భారత బ్యాంకు ఉద్యోగుల అగ్రనేత, మన యూనియన్ అధ్యక్షులు కా॥ యం.వి.మురళిగారిని 2016 మార్చి 20న విశాఖపట్నంలో మరియు మార్చి 27న కడపలో ఘనంగా సన్మానించారు.

విశాఖపట్నంలో డా॥బి.ఆర్.అంబేద్కర్ భవన్‌లో జరిగిన సమావేశానికి ఆ మాడ్యూల్ డి.జి.యం. శ్రీ అజయ్ కుమార్ పండిట్, మన యూనియన్ ప్రధాన కార్యదర్శి కా॥ వి.వి.యస్.ఆర్.శర్మ, ఆఫీసర్స్ అసోసియేషన్ డి.జి.యస్. శ్రీ ప్రభాకర్, విశాఖపట్నం మాడ్యూల్ వైస్ ప్రెసిడెంట్ కా॥ వి. శ్రీనివాస్, డి.జి.యస్. కా॥ ఎన్. సాంబశివరావు, ఇతర సెంట్రల్ కమిటీ సభ్యులు మరియు ఇతర కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు. ఈ సభకు విశాఖపట్నం క్రెడిట్ సొసైటీ అధ్యక్షులు కా॥ యం.వి.ఎస్. కామరాజు అధ్యక్షత వహించారు.

విశాఖ తారక్ భవన్ నుండి సభాప్రాంగణం వరకూ అందంగా అలంకరించిన ఓపెన్ జీపు నందు కా॥ యం.వి.మురళి, కా॥వి.వి.యస్.ఆర్.శర్మలను తోడ్కొని స్లోగన్స్‌తో సభ్యులు నిర్వహించిన ర్యాలి సంబరంగా కొనసాగింది. ర్యాలి సభాప్రాంగణానికి విచ్చేసిన వెటనే బాణాసంచా హోరుతో సభాప్రాంగణము ప్రతిధ్వనించింది. సింహాచల దేవస్థాన వేదపండితుల మంత్రాలతో, ఆశీర్వచనాలతో పూర్ణకుంభస్వాగతంతో కా॥ మురళిగారిని మరియు వారి సతీమణి శ్రీమతి నాగమణిగారిని సాదరంగా ఆహ్వానించారు. తదుపరి, విజయనగరం చిన్నారులు స్వాగత నృత్యంతో ఆహ్వానితులను అలరించారు.

అలాగే కడపలో శ్రీ రాజరాజేశ్వరి కళ్యాణ మండపంలో జరిగిన సభలో మన యూనియన్ ప్రధాన కార్యదర్శి, కా॥ వి.వి.యస్.ఆర్. శర్మ, తిరుపతి మాడ్యూల్ డి.జి.యస్. కా॥ ఎల్.చంద్రశేఖర్, ఇతర కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు. ఈ సభకు తిరుపతి మాడ్యూల్ వైస్ ప్రెసిడెంట్ కా॥ వి.వెంకటేశ్వర్లు అధ్యక్షత వహించారు. ఉత్సాహభరిత వాతావరణంలో జరిగిన ఈ సభకు అధికసంఖ్యలో లోకల్ సెక్రటరీలు మరియు సభ్యులు హాజరైనారు. ముందుగా కా॥ యం.వి.మురళిగారి చేతులమీదుగా జ్యోతి ప్రజ్వలనతో ఈ సమావేశం ప్రారంభమైంది.

విశాఖలో జరిగిన సభలో వక్తలు మాట్లాడుతూ కా॥ యం.వి.మురళిగారు సాధించిన 10వ వేతన సవరణలోని ముఖ్యమైన అంశాల గురించి అన్ని సర్కిల్స్‌లోనూ కొనియాడుతారని, వారు సాధించిన మెడికల్ ఇన్సూరెన్స్ పాలసీ పెన్షనర్లకు మరియు ప్రస్తుత ఉద్యోగులకు ఎంతో ఆమోదయోగ్యంగా ఉన్నదని ఆయన నేతృత్యంలో యూనియన్ నిర్మించిన గెస్ట్ హౌస్‌లు చాలా సౌకర్యంగా ఉన్నాయని మరియు ఆయన సునిశితమైన ఆలోచనా సరళి, ఓర్పు, వేతన సవరణ సమయంలో ఆయన చూపిన మెలకువలు ఎంతో ప్రశంసనీయమని తెలిపారు. కా॥మురళిగారు పోరాటపటిమ కలిగిన నిశ్శబ్ద నాయకులని, ఆల్ ఇండియా లెవెల్‌లో యు.ఎఫ్.బి.యు. కన్వీనర్‌గా ఎన్.సి.బి.ఇ. జనరల్ సెక్రటరిగా మరియు ఆల్ ఇండియా స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా స్టాఫ్ ఫెడరేషన్ జనరల్ సెక్రటరీగా సారథ్యం వహించి ఆ పదవులకే వన్నె తెచ్చారని శ్లాఘించారు.

అలాగే కడపలో జరిగిన సభలో వక్తలు మాట్లాడుతూ కా॥వై.తారక్‌నాథ్‌గారి అకాల మరణంతో యూనియన్‌ను ఎవరు ముందు ఉండినడిపిస్తారో అని సభ్యుల సందేహానికి కా॥మురళిగారు ఆ బాధ్యతను స్వీకరించి తన కార్యదీక్షా పటిమతో యూనియన్‌ను ముందుకు నడిపారని, అటువంటి కష్టకాలంలో ఉద్భవించిన మహోన్నత వ్యక్తిగా ఆయనను కొనియాడారు.

కా॥ మురళిగారి ఆధ్వర్యంలో సాధించిన గృహఋణ పరిమితి పెంపు, గృహఋణ ఉచిత భీమా, రెండవ మరియు నాలుగవ శనివారాల సెలవులు మొదలగు ప్రయోజనాలను గుర్తుకు తెచ్చుకొని ఆయన పదవీ విరమణ సందర్భంగా ఆయనను సత్కరించుకోవడం సంతోషకరమని అన్నారు.

ఈ సమావేశాలలో మన యూనియన్ ప్రధాన కార్యదర్శి కా॥ వి.వి.యస్.ఆర్.శర్మ గారు మాట్లాడుతూ కా॥ మురళిగారి కార్యదక్షతను, నైపుణ్యాన్ని, అకుంఠిత కార్యదీక్షను కొనియాడుతూ ఆయన సభ్యుల శ్రేయస్సే లక్ష్యంగా నిరంతరం కృషిచేసిన నాయకుడని, భావితరం మరియు భవిష్యత్తు గురించి కూడా ఆలోచించి నిర్ణయం తీసుకొనే దూరదృష్టి ఉన్న నాయకుడు అని ఇందుకు ఆయన సాధించిన 10వ వేతన సవరణే తార్కాణమని విశ్లేషించారు.

ఉద్యోగుల కొరతతో సతమతమవుతున్న ప్రస్తుత పరిస్థితులలో భారీ ఉద్యోగ నియామకాలను మేనేజ్‌మెంట్‌తో సంప్రదించి ఒప్పించిన ఘనత కా॥యం.వి.మురళిగారిదే అని తెలిపారు. ప్రస్తుతం బ్యాంకింగ్ రంగంలో ఉన్న పరిస్థితులను వివరిస్తూ, బ్యాంకింగ్ రంగానికి సంబంధించి ప్రస్తుత ప్రభుత్వ నిర్ణయాలు జాతీయ బ్యాంకులపై దుష్ప్రభావం చూపే అవకాశం వుందని, వీటన్నిటినీ అవలోకిస్తే రాబోయే

కాలంలో మనం ఉద్యమాలు చేపట్టవలసిన పరిస్థితులు రావొచ్చని అందుకు సభ్యులందరూ యూనియన్ పిలుపు మేరకు సంఘటితంగా స్పందించాలని తెలిపారు. ఒకవైపు ప్రభుత్వం రూపొందించే పథకాలను ఆమలు పరిచేది ప్రధానంగా జాతీయ బ్యాంకులే అయినా వాటికి వ్యతిరేకంగా నిర్ణయాలు తీసుకొంటున్న ప్రభుత్వాలు పరిణామాల తీవ్రతను గుర్తించటం లేదని, బ్యాంకు ఉద్యోగులుగా జాతీయ బ్యాంకులను కాపాడే బాధ్యత మన మీద వున్నదని పేర్కొన్నారు. ఇటువంటి పరిస్థితులలో, ఎంతో అనుభవం కల్గిన కా॥ మురళిగారి పదవీ విరమణ కొంత బాధిస్తుందని, అయినా కాలమాన పరిస్థితులకనుగుణంగా స్పందిస్తూ మనం ముందుకు సాగాలని సూచించారు.

ముఖ్యఅతిథి, సన్మానగ్రహీత మనందరి ఆప్తులు, నాయకులకు నాయకుడు మన సర్కిల్ ప్రెసిడెంట్, ఎన్.సి.బి.ఇ జనరల్ సెక్రటరి, యస్.బి.ఐ. స్టాఫ్ ఫెడరేసన్ జనరల్ సెక్రటరి, యు.ఎఫ్.బి.యు. కన్వీనర్ కా॥ యం.వి.మురళిగారు స్పందిస్తూ, బ్యాంకింగ్ రంగంలో వస్తున్న వినూత్న మార్పులు అవగాహన చేసుకొని ప్రతి ఒక్కరు జాగరూకతతో పనిచేయాలని, మన ఉనికికి అభ్యంతరకరమైన విషయాలను సంఘటితంగా ఎదుర్కొంటూ, మెలుకువగా వ్యవహరిస్తూ భావితరం ముందుకు సాగాల్సిన అవసరం ఎంతైనా ఉన్నదని ఉద్ఘాటిస్తూ, విశాఖపట్నం మరియు కడప పట్టణాలతో ఆయనకు ఉన్న ప్రత్యేక అనుబంధాన్ని వివరించారు. తదుపరి, తను సాధించిన విజయాలన్నీ తన ఒక్కడి విజయంకాదని, సభ్యుల సమిష్టి విజయమని తెలిపారు. మనము ఏదైనా పనిని చేయగలము అని నమ్మకం ఉంటేనే దానిని చేపట్టాలని ఒకసారి స్వీకరించాక ఆ పనిని సమర్థవంతంగా నిర్వర్తించాలని, ఉన్నత స్థానంలో ఉన్నప్పుడు గౌరవంతోపాటు, ఎన్నో బాధ్యతలు కూడా వుంటాయని, మనం ఆ స్థానానికి న్యాయం చేకూరేటట్లు సదా వ్యవహరించాలని తెలిపారు. సభ్యులు తన వద్దకు వచ్చి, వారి కష్టాలని తెలిపి సహాయం అర్థించినపుడు కాదనలేకపోవడం తన బలహీనతని, తనను విమర్శించిన వ్యక్తి అయినప్పటికీ, వారికి సేవలను అందించటానికి తాను ఎల్లవేళలా సహకరించానని తెలిపారు. పెండింగ్‌లో వున్న వివిధ అంశాలగురించి వివరిస్తూ, వాటిని వీలైనంత వరకూ తన రిటైర్మెంటులోగా పరిష్కరించటానికి ప్రయత్నిస్తానని తెలుపుతూ, కాని ఎడల, తదుపరి నాయకత్వం వాటిని పరిష్కరిస్తుందని తెలిపారు. చివరగా ఆయనకు చేసిన సత్కారాలకు ధన్యవాదాలు తెలిపారు.

కా॥ యం.వి.మురళిగారి ప్రసంగం తదుపరి, సభ్యులందరి కరతాళ ధ్వనులమధ్య ఆయనను, వారి సతీమణిని వర్కింగ్ కమిటీ సభ్యులు మరియు స్థానిక లోకల్ సెక్రటరీలు వారి వారి యూనిట్ సభ్యులతో కలిసి శాలువలు మరియు పూలదండలతో ఘనంగా సత్కరించారు.

కామ్రేడ్ వై. తారక్‌నాథ్ మెమోరియల్ స్కాలర్‌షిప్పులు

మన ప్రియతమ దివంగతనేత కామ్రేడ్ వై.తారక్‌నాథ్ జ్ఞాపకార్థం ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ ప్రభుత్వ బోర్డులచే నిర్వహించబడిన ఎస్.ఎస్.సి. మరియు ఇంటర్ (ప్రథమ మరియు ద్వితీయ సంవత్సరం) వార్షిక పరీక్షలలో 90%కు మించి మార్కులు పొందిన వారికి రూ.1,116/- చొప్పున, 85% నుంచి 90% వరకు మార్కులు పొందిన వారికి రూ.555/- చొప్పున మన సభ్యుల పిల్లలకు ప్రతి సంవత్సరము మన యూనియన్ స్కాలర్‌షిప్పులను అందచేస్తోంది. ఈ సందర్భంగా సభ్యులు తమ పిల్లల మార్చి/ఏప్రిల్, 2016 సంవత్సరపు పరీక్షల మార్కుల జాబితాలను (Improvement మార్కులు ఆమోదించబడవు), వారి ఫోటోను (వెనుకవైపున వారి పేరువ్రాసి) లోకల్ సెక్రటరీల ద్వారా జూన్ 30, 2016లోపు చేరేలా యూనియన్ హెడ్ క్వార్టర్స్, హైదరాబాద్‌కు పంపగలరు.

సభలు-సమావేశాలు

హైదరాబాదు మాడ్యూలు-2 నల్గొండ రీజియన్, రీజనల్ కమిటీ మీటింగ్

6.3.2016 ఆదివారంనాడు సూర్యాపేటలో జరిగిన నల్గొండ రీజనల్ కమిటి సమావేశంలో ఖమ్మం, నల్గొండ జిల్లాలలోని యూనిట్ల స్థానిక కార్యదర్శులు మరియు సభ్యులు ఉత్సాహవంతంగా పాల్గొని జే జేలతో హైదరాబాద్ మాడ్యూల్ నాయకత్వానికి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఒక ర్యాలిని కూడా నిర్వహించారు. హైదరాబాద్-2 మాడ్యూల్ ఉపప్రధానకార్యదర్శి కా॥ ఆర్.శ్రీరాం మాట్లాడుతూ, యూనియన్ ప్రతి సమావేశంలో మొట్టమొదటగా కీ.శే.కా॥తారక్‌నాథ్ గారిని స్మరిస్తామని చెపుతూ ఆయన చేసిన సేవలను ప్రత్యేకంగా నూతన సభ్యులకు వివరించారు. ఎప్పటికప్పుడు సభ్యులు మాడ్యుల్ నాయకత్వానికి యూనిట్లలో జరుగుతున్న విషయాలను తెలియజేసినట్లయితే మరింత సమర్ధవంతంగా యూనియన్ పనిచేయడానికి సహకరించినట్లవుతుందని, ఆ విధంగా అందరూ కృషి చేయాలని కా॥ శ్రీరాం తెలియజేశారు. లోకల్ సెక్రటరీలు మాడ్యూల్ ఆఫీస్‌తో కరస్పాండెన్స్‌ను పెంచాల్సిన అవసరాన్ని ఆయన తెలియజేశారు. దాదాపు 50మంది లోకల్ సెక్రటరీలు అడిగిన సమస్యలకు, సందేహాలకు మాడ్యూలు డి.జి.ఎస్. కా॥ ఆర్.శ్రీరాం మరియు రీజనల్ సెక్రటరీ కా॥ కె.ఎన్.నందన్ సమాధానాలు తెలియజేశారు.

దాదాపు 200మంది పాల్గొన్న ఈ సమావేశానికి సహాయ ప్రధాన కార్యదర్శి కా॥ యం.జనార్ధనాచారి అధ్యక్షత వహించగా, సహాయ ప్రధాన కార్యదర్శి మరియు సి.డబ్ల్యు.సి సెక్రటరీ కా॥ టి.సత్యనారాయణ బాబు, ఆర్గనైజింగ్ సెక్రటరీలు కా॥ సంజయ్‌సింగ్ చౌహాన్, కా॥ ఉప్పలయ్య, కా॥ టి.శ్రీనివాస్, రీజినల్ సెక్రటరీలు కా॥ అబ్దుల్ సత్తార్, కా॥ ఎం.వేంకటేశ్వర్లు, కా॥ డి.ప్రసాద్‌లు పాల్గొన్నారు.

ఈ రీజినల్ కమిటి సమావేశం నిర్వహించడానికి కృషిచేసిన రీజినల్ సెక్రటరి కా॥ కె.ఎస్.నందన్ మరియు సూర్యాపేట లోకల్ సెక్రటరీ కా॥ బి.లక్ష్మీకుమారిలకు మరియు సమావేశ నిర్వహణకు తోడ్పడిన ప్రతి ఒక్క సభ్యుడిని మాడ్యుల్ నాయకత్వము అభినందించింది.

విశాఖపట్నం మాడ్యూల్, అనకాపల్లి రీజియన్, రీజనల్ కమిటీ మీటింగ్

యలమంచిలిలో 06.03.2016న అనకాపల్లి రీజియన్ రీజనల్ కమిటీ సమావేశము అత్యంత ఉత్సాహభరితంగా జరిగింది. ఈ సమావేశానికి మాడ్యులు వైస్ ప్రెసిడెంట్ కా॥ వి.శ్రీనివాస్ అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా విశాఖపట్నం మాడ్యూల్ డిప్యూటీ జనరల్ సెక్రటరీ కా॥ ఎన్.సాంబశివరావు పాల్గొన్నారు.

ఈ సమావేశానికి అనకాపల్లి, యలమంచిలి మరియు నర్సీపట్నం చుట్టు ప్రక్కల బ్రాంచీల నుండి లోకల్ సెక్రటరీలు మరియు సభ్యులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ సమావేశంలో అన్ని యూనిట్‌ల లోకల్ సెక్రటరీలు డెలిగేట్ సెషన్‌లో ఉత్సాహంగా పాల్గొని తమ సమస్యలను ప్రస్తావించగా, మాడ్యుల్ డి.జి.యస్ కా॥ ఎన్.సాంబశివరావు సభ్యుల సమస్యలకు పరిష్కారం సూచించారు.

ఈ సమావేశంలో ఎ.జి.ఎస్‌లు కా॥ జె.ఎస్.ఆర్.కె.కుమార్, కా॥ సుప్మ, ఆర్గనైజింగ్ సెక్రటరి కా॥ఎన్.ఆదినారాయణ పాల్గొని సభ్యులు బ్యాంకింగ్ వ్యవహారాల్లో సిస్టమ్స్ మరియు ప్రొసీజర్స్ పాటిస్తూ యూనియన్ ప్రతిష్టకు తమ వంతు కృషి చేయాలని సూచించారు.

యలమంచిలి బ్రాంచ్ లోకల్ సెక్రటరీ కా॥ బలరామ్ మరియు యూనిట్ సభ్యులు ఈ సమావేశానికి తగిన ఏర్పాట్లు చేసి సభను విజయవంతంగా నిర్వహించటంలో తోడ్పడ్డారు.

గుంటూరు మాడ్యూలు – ప్రకాశం రీజియన్, రీజనల్ కమిటీ మీటింగ్

06.03.2016నాడు ఒంగోలు పట్టణంలోని రంగాభవన్‌లో, గుంటూరు మాడ్యూల్, ప్రకాశం రీజియన్ రీజనల్ కమిటీ మీటింగ్ ఉదయం 10.00గంటలకు ఉత్సాహభరితమైన వాతావరణంలో ప్రారంభమైంది. రమారమి 250మంది సభ్యులు, డప్పువాయిద్యాలు, మిన్నంటిన నినాదాలతో మరియు నృత్యగానాలతో మాడ్యులు నాయకత్వాన్ని ఊరేగింపుగా సభావేదికకు తోడ్కొనివచ్చారు. ఆనాటి సమావేశానికి కా॥ యం.కృష్ణ గుంటూరు మాడ్యూలు ఉపాధ్యక్షులు అధ్యక్షత వహించారు. సమావేశ ప్రారంభానికి ముందుగా మన దివంగతనేత కా॥ వై.తారక్‌నాథ్‌గారి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి, సామాజిక వితరణ కార్యక్రమంలో భాగంగా శాంతినికేతన్ అంధుల ఆశ్రమపాఠశాల విద్యార్థులకు అంధుల కొరకు ప్రత్యేకంగా తయారు చేయబడిన రకరకాల ఆటవస్తువులు మరియు విద్యోపకరణాలను కా॥ యం.కృష్ణ మరియు గుంటూరు మాడ్యూలు డి.జి.యస్. కా॥ పి.ప్రసాద్‌ల చేతుల మీదుగా బహూకరించారు.

ఆనాటి సమావేశంలోని సభ్యులనుద్దేశించి గుంటూరు మాడ్యూల్ డి.జి.యస్. కా॥ పి.ప్రసాద్ మాట్లాడుతూ కార్మిక సంఘాలపై ప్రస్తుత ప్రభుత్వము మరియు యాజమాన్యాలు అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను విమర్శించారు. సభ్యులు చూపిన ఉత్సాహాన్ని అభినందిస్తూ రాబోయే రోజులలో కూడా ఇదేవిధమైన స్ఫూర్తిని చూపి యూనియన్ ప్రతిష్ఠను ఇనుమడింపచేయాలని కోరారు. మాడ్యూలు ఉపాధ్యక్షులు కా॥ కృష్ణ మాట్లాడుతూ మన దివంగతనేత కా॥ వై.తారక్‌నాథ్‌గారు మరియు కా॥ యు.వి.మురళిగారు చూపిన బాటలోనే నడుస్తూ మన ప్రియతమ ప్రధాన కార్యదర్శి కా॥ వి.వి.యస్.ఆర్.శర్మ తనదైన పంథాలో యూనియన్ పటిష్ఠతను కాపాడుతున్నారని అన్నారు.

ఆనాటి సమావేశంలో మాడ్యులు అసిస్టెంట్ జనరల్ సెక్రటరీ కా॥ ఎన్.శ్రీనివాసాచార్యులు, ప్రకాశం రీజియన్ రీజనల్ సెక్రటరీ కా॥ విజయమోహన్ సభ్యులనుద్దేశించి ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో ఆర్గనైజింగ్ సెక్రటరి కా॥ ఎన్.వి.సుభాషిణమ్మ, నరసరావుపేట రీజనల్ సెక్రటరి కా॥ వి.ఎస్.ఆర్. సుధాకర్‌రావు, తెనాలి రీజనల్ సెక్రటరి కా॥ కె.వెంకటేశ్వరరావు, గుంటూరు రీజనల్ సెక్రటరి పి.వెంకటేశ్వరరావులు పాల్గొని సభనుద్దేశించి ప్రసంగించారు.

ఒంగోలులోని అన్ని బ్రాంచీల లోకల్ సెక్రటరీలు, సభ్యులు మరియు సీనియర్ కామ్రేడ్స్ ఈ సమావేశానికి తగిన ఏర్పాట్లు చేసి, సభను విజయవంతం చేసినందుకు వారిని డి.జి.యస్. కా॥ పి.ప్రసాద్ ప్రత్యేకంగా అభినందించారు.

గుంటూరు మాడ్యూలు – రీజియన్-2, రీజనల్ కమిటీ మీటింగ్

26.03.2016నాడు శ్రీ పావులూరి మానవేంద్ర ఫంక్షన్ హాల్‌లో తెనాలి రీజియన్ రీజనల్ కమిటీ సమావేశము అత్యంత ఆహ్లాదకరమైన వాతావరణంలో జరిగింది.

రీజియన్ నలుమూలల నుండి అత్యధిక సంఖ్యలో తరలివచ్చిన సభ్యుల కోలాహలంతో బాణాసంచ పేలుళ్ల శబ్దాల మిళితమై సభ్యుల జయజయధ్వానాలు మిన్నంటగా భారీ ఊరేగింపుగా సభ్యులు వెంట తరలిరాగా మాడ్యూల్ నాయకత్వం సభావేదికకు చేరుకుంది.

గుంటూరు మాడ్యూలు వైస్ ప్రెసిడెంట్ కా॥యం.కృష్ణ అధ్యక్షతన ప్రారంభమైన ఆనాటి సమావేశము జ్యోతిప్రజ్వలన, ప్రార్థనా గీతాలాపన, దివంగతనేత కా॥ వై.తారక్‌నాథ్ గారికి పుష్పాంజలి సమర్పణతో ప్రారంభమైంది. మాడ్యులు డి.జి.యస్. కా॥ పి.ప్రసాద్ మరియు ఇతర కార్యవర్గ సభ్యులు తమ స్ఫూర్తి దాయకమైన ప్రసంగాల ద్వారా సభ్యులను ఉత్తేజపరచడమేకాక యూనియన్ ప్రాధాన్యతను వివరించారు. భవిష్యత్తులో మన ఐక్యతను, మన యూనియన్ సమగ్రతను కాపాడుకోవడానికి తీసుకోవలసిన జాగ్రత్తలు మరియు పాటించవలసిన పద్ధతుల గురించి సభికులకు వివరించారు. ఎలాంటి కార్యాచరణకు నాయకత్వము పిలుపునిచ్చినా సభ్యులు సంసిద్ధంగా ఉండాలని కోరారు.

భోజనానంతరము జరిగిన డెలిగేట్ సెషన్‌లో లోకల్ సెక్రటరీలు ప్రస్తావించిన పలు సమస్యలకు, వెలిబుచ్చిన సందేహాలకు మాడ్యులు నాయకత్వము పరిష్కారము చూపుతూ సందేహాలను నివృత్తి చేసింది. పదవి విరమణ చేయబోతున్న మన యూనియన్ అధ్యక్షులు కా॥ యం.వి.మురళి గారికి ఘనమైన వీడ్కోలు ఇవ్వడానికి రీజియన్‌లోని ప్రతిసభ్యుడు హైదరాబాద్‌లో ఏప్రిల్‌లో జరిగే యూనియన్ సర్వసభ్యసమావేశానికి హాజరుకావాలని ఏకగ్రీవ తీర్మానాన్ని ఆ సమావేశము ఆమోదించింది.

ఆర్.బి.ఒ. తెనాలి లోకల్ సెక్రటరి కా॥ టి.కిరణ్‌కుమార్ వందన సమర్పణతో సభికుల జాతీయ గీతాలాపనతో ఆనాటి సమావేశము ముగిసింది.

FASCINATING FACTS

- A Chinesechecker board has 121 holes
- Britain was the first country to use postage stamps
- The average person will consume 100 tons of food and 45,424 liters (12,000 gallons) of water in their lifetime
- A deck of cards should be shuffled at least 7 times before playing
- The side of a hammer is called a cheek
- The letter W is the only letter in the alphabet that has 3 syllables (all others have 1)
- The longest word that can be typed using only our right hand is 'lollipop'
- People who work at night tend to weigh more
- You can only see a rainbow if you have your back to the sun
- The oldest exposed surface on Earth is New Zealand's south island
- The typical wave height from Pacific tsunami is between 6 - 9 metres
- Diet Coke was introduced in 1982
- The word 'lethologica' describes the state of not being able to remember the word you want
- Wearing headphones for just an hour will increase the bacteria in your ear by 700 times
- Half of all crimes are committed by people under the age of 18
- Shakespeare invented the words 'assassination' and 'bump'

విరాళాలు

పేరు	బ్రాంచి	విరాళం
హెలెన్ అన్నామణి	హైదరాబాదు మెయిన్	10,000/-
బి. పార్థసారధి	మార్కెట్‌స్ట్రీట్, పాలకొల్లు	5,111/-
ఎం. శివకామేశ్వరి	హైదరాబాదు మెయిన్	5,000/-
ఎస్. శ్రీదేవి	ఆత్మకూరు బజారు	5,000/-
బి. భాస్కర్	అన్నమయ్య సర్కిల్,తిరుపతి	1,122/-
పి.ఎల్.కోటయ్య	మియాపూర్, హైదరాబాదు	1,116/-
ఎ.వి.రమణమూర్తి	శ్రీకాకుళం	1,000/-
బి. అంజయ్య	ఎ.ఎస్.కాలేజిరోడ్డు, ఆదోని	1016/-

యూనియన్‌పై అభిమానంతో విరాళాలనందించిన ఈ కామ్రేడ్లందరికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాం.

e-CIRCULARS ISSUED DURING MARCH - 2016

PERSONAL BANKING ADVANCES EDUCATION LOAN COMPROMISE SCHEME
NBG/PBU/PL-EDUCATION/60/2015 - 16 DATED 2/3/2016

REVISION IN DELEGATION OF ADMINISTRATIVE AND FINANCIAL POWERS RELATING TO STAFF MATTERS INCLUDING DISCIPLINARY MATTERS
CDO/P&HRD-PM/100/2015 - 16 DATED 2/3/2016

STAFF:: AWARD OUT OF CADRE PROMOTIONS MASTER CIRCULAR
CDO/P&HRD-IR/102/2015 - 16 DATED 3/3/2016

REDUCTION IN CHARGES ON NEFT/RTGS TRANSACTIONS DONE THROUGH NET BANKING
NBG/NBG-INB-INB/7/2015 - 16 DATED 5/3/2016

STANDARD OPERATING PROCEDURE (SOP) FOR NEGOTIATION/ DISCOUNTING OF BILLS UNDER INLAND & EXPORT LETTERS OF CREDIT.
CCO/CPPD-LC/176/2015 - 16 DATED 9/3/2016

SPECIAL OFFER FOR STAFF SBI HOLIDAY SAVINGS ACCOUNT
NBG/PBU/LIMA-SB/30/2015 - 16 DATED 9/3/2016

MASTER CIRCULAR REMITTANCE BUSINESS: MONEYGRAM
NBG/PBU/LIMA-MONEYGR/32/2015 - 16 DATED 16/03/2016

MASTER CIRCULAR WESTERN UNION
NBG/PBU/LIMA-WU/33/2015 - 16 DATED 16/03/2016

TA/DA PAYABLE TO SERVING/RETIRED EMPLOYEES OF BANK ATTENDING DISCIPLINARY/CRIMINAL PROCEEDINGS AS CHARGED OFFICER, PROSECUTION/DEFENCE WITNESSES ETC.
CDO/P&HRD-IR/104/2015 - 16 DATED 18/03/2016

GROUP MEDICLAIM POLICIES FOR SBI RETIREES CLARIFICATION
CDO/P&HRD-PPFG/105/2015 - 16 DATED 18/03/2016

PERSONAL BANKING ADVANCES SBI SCHOLAR LOAN SCHEME RE-CATEGORISATION & INCLUSION OF INSTITUTIONS
NBG/PBU/PL-SCHOLAR/62/2015 - 16 DATED 21/03/2016

PERSONAL BANKING ADVANCES SBI STUDENT LOAN SCHEME - REDUCTION IN THE MAXIMUM LOAN LIMIT
NBG/PBU/PL-STUDENT/64/2015 - 16 DATED 21/03/2016

TDS DEDUCTION AND REMITTANCE TO THE GOVERNMENT
CFO/FRT-TAX/10/2015 - 16 DATED 21/03/2016

STATE BANK OF INDIA EMPLOYEES' DEFINED CONTRIBUTION PENSION SCHEME (SBIEDCPS) - TAX BENEFIT ON ADDITIONAL INVESTMENT OF RS.50,000/-UNDER NPS
CDO/P&HRD-PPFG/108/2015 - 16 DATED 28/03/2016

Members may send their suggestions / contributions to the Editor, Vigilant either by post to Union Office or through e-mail ID : sbisuhc.vigilant@gmail.com

Editor, Printed & Published by : V.V.S.R. SARMA, General Secretary, SBISUHC, C/o. SBI Buildings, Bank Street, Hyderabad-500 095.
Printed at : Mallikarjuna Press, Hyderabad - 500 029.